


# గుణసంపద

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు,
సికింద్రాబాద్

తెలుగు మాస్టారు ప్రభాకరం ఎనిమిదవ తరగతిలో పాఠం చెప్పడం పూర్తయ్యాక "పిల్లలు మీ నడవడిక, వ్యక్తిత్వం ఎలా వుండాలనుకుంటున్నారు?" అని అడిగాడు. ఒక్కొక్కడూ లేచి "నిజాయితీగా వుండాలనుకుంటున్నానని, అబద్ధం చెప్పనని, న్యాయంగా ఉంటానని, పరుల సొమ్ముకు ఆశపడని, సమాజ సేవ చేస్తానని, సాటి వాళ్ళకు సహాయపడతామని, గొప్పలు చెప్పుకోనని, ఈర్ష్యాద్వేషాలు లేకుండా వుంటానని.." చెప్పసాగారు. అందరితో పాటుపార్థుడు లేచి చెప్పకపోవడం ఆశ్చర్యమనిపించి "ఏరా, మరి నువ్వెలా ఉండాలనుకుంటున్నావు?" అడిగాడు.

"నేను పారే సెలయేరులా స్వచ్ఛంగా వుంటాను. గంధపు చెక్కలా ఉనికిని కల్పించుకుంటాను. శ్రీరాముడిలా మాట మీద నిలబడతాను. హరిశ్చంద్రుడిలా సత్యాన్నే పలుకుతాను. మహాత్మాగాంధీలా అహింసావాదిగా వుంటాను. అబ్దుల్ కలాంలా

నిరాడంబరంగా వుంటాను. మనిషిలా మచ్చుతునకలా వుండే ప్రయత్నం చేస్తాను" అన్నాడు.

"భేష్ పార్థా, వీళ్ళందరూ పడికట్టు పదాలు చెప్పారు తప్ప అవి మనసులోంచి వచ్చినవి కావు. మనిషి ఉత్తమ గుణాలతో అలరారాలి. అందరూ అతన్ని కొనియాడాలి.. అడుగుజాడల్లో నడవాడలని తహతహలాడాలి. ప్రతివ్యక్తి ప్రపంచం గుర్తించేంత గొప్పవాడవకపోవచ్చు కాని చక్కటి గుణాలతో స్వయం ప్రకాశి అవ్వాలి. నువ్వు గుణ విశ్లేషణ ఉదాహరణ సహితంగా వివరించావు. అది నాకు నచ్చింది నీకు నా ప్రత్యేక అభినందనలు. పిల్లలూ పార్థుడికి చప్పట్లు కొట్టండి అన్నాడు.

అందరూ రెండు చేతులతో చప్పట్ల వర్షం కురిపించారు.

"ఉత్తమ గుణాలున్న వ్యక్తి ఉన్నత వ్యక్తి. అందుకే గుణ సంపద అంటారు. ఎన్ని మంచి గుణాలుంటే మనిషి అంత విలువైన వాడవుతాడు. మీరందరూ కూడా సకల గుణాలతో శోభిస్తూ ఉత్తమంగా ఎదగాలని కోరుకుంటున్నాను" అన్నాడు తరగతి గిలో నుంచి నిష్క్రమిస్తూ.

## బాలల్లారా! పాపల్లారా!

బాలల్లారా! పాపల్లారా!
భావితరానికి వారసులు మీరే
భావి భారత ప్రగతి దివ్వెలు మీరే
బాలల్లారా! పాపల్లారా!
చక్కగ చదువుల చదువుకుని
ఆటలు హాయిగ ఆడుకుని
అందరం ఒకటై కలిసుందాం
బాలల్లారా! పాపల్లారా!
పెద్దలమాట వినాలి
గురువులను గౌరవించాలి
తల్లిదండ్రుల ఆదరణ పొందాలి
వారి దీవెన 'శ్రీరామరక్ష' కావాలి
బాలల్లారా! పాపల్లారా!

– ఎల్. ప్రపుల్లచంద్ర,
ధర్మవరం